ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 61 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 11 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## పేదల కోసం 3 కోట్ల ఇళ్ల నిర్మాణం

### తొలి కేబినేట్‌లో మోడీ నిర్ణయం

2లో..

## ఏకోపాధ్యాయ పాఠశాలలు

# కొనసాగుతాయి




**2 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**

**మెగా డీఎస్సీతో టీచర్ల నియామక ప్రక్రియ**


**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ప్రోత్సహించాలి**

**ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చినవారే**

**టెన్త్‌లో పది గ్రేడ్ సాధించిన పిల్లకు సన్మానం**

**వందేమాతరం ఫౌండేషన్ కృషిని అభినందించిన సిఎం రేవంత్**

హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం): ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఉద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు రావట్లేదని సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేయొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్కార్ పాఠశాలలను సరిగా పట్టించుకోలేదని.. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవు.. ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా తమ బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడి సర్కార్ పాఠశాలల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని అభినందించారు. కార్పొరేట్ పాఠశాలలతో ప్రభుత్వ విద్యార్థులు పోటీపడటం గౌరవాన్ని మరింత పెంచిందని ఉద్ఘాటించారు. విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారేనని గుర్తుచేశారు. తనతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని అన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెవిరీ ..మిగతా 2లో



## బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ

**స్వాగతించిన కార్యాలయ సిబ్బంది**

**పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం**

**ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని**

న్యూఢిల్లీ, జూన్ 10 (ప్రభాత ఉదయం): భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ..మిగతా 2లో



## మంత్రులకు శాఖల కేటాయింపు

**పాత మంత్రులకు తిరిగి అవే శాఖలు**

**హెూంమంత్రిగా అమిత్ షా.. రాజ్‌నాథ్‌కు రక్షణశాఖ**

**నిర్మలకు ఆర్థిక శాఖ,..జైశంకర్‌కు విదేశాంగ శాఖ**

**నితిన్ గడ్కరీకి రోడ్డురవాణా...అశ్వినీ వైష్ణవ్‌కు రైల్వే**

**కిషన్ రెడ్డికి గనుల శాఖ..బండికి హెూశాఖ సహాయం**

**దక్షిణాది మంత్రులకు అప్రధాన శాఖలు**

**ఉత్తరాది వారికే పెద్దపీట వేసిన మోడీ**

న్యూఢిల్లీ, జూన్ 10 (ప్రభాత ఉదయం): ప్రధాన పోర్టుఫోలియోలను ప్రధాని బిజెపి నేతలకే కేటాయించారు. దక్షిణాది రాష్ట్రాలకు అప్రధాన కేటాయింపులు చేశారు. కేవలం ఉత్తరాది వారికే ప్రధాన శఖలు కేటాయించడం గమనించవచ్చు. అలాగే పాతవారికి పాతశాఖలనే కేటాయించడం విశేషం. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితన్ గడ్కరీలకు గతంలో నిర్వహించిన శాఖలనే కేటాయించారు. అమిత్ షాకు హెూం, నిర్మలకు ..మిగతా 2లో

## అనర్హులకు పెన్షన్ల తొలగింపు

**రేషన్ కార్డుల్లోనూ కోత**

**అప్పడే కొత్త పెన్షన్లు, కార్డుల జారీ**

**మంత్రి పొంగులేటి ప్రకటనతో అనర్హుల్లో గుబులు**




ఖమ్మం, జూన్ 10 (ప్రభాత ఉదయం): తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇస్తుందని ప్రకటించినా, అనర్హులను గుర్తించి పెన్షన్లను, కార్డులను ఎత్తేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇదివరకే రాష్ట్ర మంత్రులు పలు సందర్భాలలో ప్రస్తావించారు. అర్హులైన లబ్దిదారులు పథకాల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకోవడం తెలిసిందే. ఈ సమయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. పరిశీలన చేసి లబ్దిదారులల్లో అనర్హుల పింఛన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలతో ఆసరా పెన్షన్ తొలగిస్తారని పెన్షన్ లబ్దిదారులు, ఇతర పథకాల లబ్దిదారుల్లో సైతం ఆందోళన మొదలైంది. ఆసరా పెన్షన్లపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు ..మిగతా 2లో

## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

**పలువురికి నోటీసులు ఇచ్చిన చంద్ర ఘోష్ కమిటీ**

**విచారణకు రావాలని నిర్మాణ సంస్థలకు ఆదేశాలు**



హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్ట్‌ను ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్ట్‌పై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం విరీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం ..మిగతా 2లో



**కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్**

## శుభాకాంక్షలు

**సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచన**

హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం): కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు అభినందనలు తెలియజేశారు. విభజన చట్టం అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధుల విడుదలకు కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టుల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ..మిగతా 2లో

# ఏకోపాధ్యాయ పాఠశాలు కొనసాగుతాయి

మొదటి పేజీ తరువాయి...

రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లల సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. విద్య విరీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టుబడి పెడితే సమాజానికి లాభాన్ని చేకూరుస్తుందన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని చెప్పారు. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని.. ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివి పదోతరగతిలో 10/10 జీపీఎస్ సాధించిన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రవీంద్రభారతిలో విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వందేమాతరం ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. స్కూళ్లలో టీచర్లు లేరని విద్యార్థులు రావట్లేదు.. విద్యార్థుల్లేరని బడులు మూసివేస్తున్నారు. ఇది కోడి ముందా, గుడ్డు ముందా అన్నట్లుగా తయారైంది. ప్రభుత్వం టీచర్లను పెట్టకపోతే.. విద్యార్థులు రారు.. విద్యార్థులు రావడం లేదనే నెపంతో సింగిల్ టీచర్ పాఠశాలలన్నింటినీ మూసివేసే పరిస్థితి కొనసాగింది. కొన్ని బడుల్లో విద్యార్థుల కన్నా టీచర్ల సంఖ్యే ఎక్కువగా ఉన్న పరిస్థితి. ఇలాంటి పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే తక్షణమే 11వేల పైచిలుకు పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. సింగిల్ టీచర్ బడుల్ని మూసేయడానికి వీల్లేదని, తండాలు, గూడేల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ బడులను నిర్వహించడం ద్వారా పేదలు, దళితులు, గిరిజనులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం' అన్నారు. వందేమాతరం ఫౌండేషన్‌కు అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయం. ప్రభుత్వ బడుల్లో టాపర్లను నిజానికి ప్రభుత్వమే సన్మానించాలి. మట్టిలో మాణిక్యాలుగా



రాణించిన విద్యార్థులు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో అధికశాతం టీచర్ల వేతనాలకే పోతోంది. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించాలి. పిల్లలను చేర్పించకపోతే.. పాఠశాల మూతబడుతుందని తల్లిదండ్రులకు చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు వాటి విలువ బాగా తెలుసు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా వారికే ఇచ్చి నిధులు గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించాం. రూ.2వేల కోట్లు.. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను బాగు చేసేందుకు కేటాయించాం అన్నారు. 'ప్రతి విద్యార్థికీ అమ్మఒడే తొలి పాఠశాల. రెసిడెన్షియల్ స్కూళ్లలో చిన్న చిన్న పిల్లల్ని చేర్పించడం ద్వారా వారిని అమ్మఒడికి దూరం చేస్తున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధబాంధవ్యాలు బలహీనపడుతున్నాయని ఒక నివేదిక తెలిపింది. ఇదో సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఒకే సిలబస్‌ను ఏళ్ల తరబడి అమలు చేసేవారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చలేదు. ఇకపై విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సిలబస్ మారుస్తాం. విలువైన సూచనలు ఎవరు చేసినా తప్పక పాటిస్తాం. ఇప్పుడు 10/10 జీపీఎస్ వచ్చిన విద్యార్థులు మళ్లీ ఇంటర్‌లోనూ బాగా రాణించాలి. ప్రతి ఒక్కరూ డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా అని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.



## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, జూన్ 10 (ప్రభాత ఉదయం) సికింద్రాబాద్ లోక్ సభ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్ రెడ్డి ని, కరీంనగర్ లోక్ సభ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఢిల్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

మొదటి పేజీ తరువాయి...

7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని.. విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌కు కట్టిన ఏజెన్సీలను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని అన్నారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి కాదని.. ఇంకా సమయం పడుతుందని చెప్పారు. విచారణ వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక, రెగ్యులర్, ఆర్థిక, అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని.. వాటి పరిశీలన జరుగుతుందని చంద్ర ఘోష్ పేర్కొన్నారు.




## పేదల కోసం 3 కోట్ల ఇళ్ల నిర్మాణం

న్యూఢిల్లీ, జూన్ 10 (ప్రభాత ఉదయం): కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మించనున్నది. ప్రధాని మోదీ నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రావిరీణ, పట్టణాల్లో మరో మూడు కోట్ల గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 'అర్హత ఉన్న కుటుంబాల సంఖ్య పెరిగిన నేపథ్యంలో గృహ అవసరాలను తీర్చడానికి గ్రావిరీణ, పట్టణ కుటుంబాలకు మూడు కోట్ల అదనపు ఇళ్ల నిర్మాణం కోసం సహాయం అందించాలని ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు' అని అధికారులు తెలిపారు.కాగా, 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 201516 నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. అర్హులైన గ్రావిరీణ, పట్టణ ప్రజలకు గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తోంది. గత పదేళ్లలో ఈ పథకం కింద పేద కుటుంబాల కోసం 4.21 కోట్ల గృహాలను నిర్మించారు.



## బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి...

ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దంపై తొలి సంతకం చేశారు. దీంతో 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందుతుంది. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. 'రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ రంగానికి మరింత కృషి చేస్తాం. మాది కిసాన్ కళ్యాణ్‌కు పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం.. అందువల్ల బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంతకం చేసిన మొదటిఫైల్ రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం.' అని ప్రధాని పేర్కొన్నారు.

## మంత్రులకు శాఖల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి...

ఆర్థికశాఖ, నితిన్ గడ్కరీకి రోడ్డు,రవాణా, రాజ్‌నాథ్‌కు రక్షణశాఖలను కేటాయించారు. ఈమేరకు కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. టిడిపి నుంచి కొతత్గా కేబినేట్‌లో చేరిన రామ్మోమన్ నాయుడుకు కేంద్ర విమానయాన శాఖను కేటాయించారు. ఇప్పటి వరకు దీనిని జ్యోతిరాదిత్య నిర్వహించారు. భాజపా సీనియర్ నేత నితిన్ గడ్కరీకి మరోసారి రోడ్లు, రవాణా శాఖ కేటాయించారు. మోదీ 2.0లో విదేశీ వ్యవహారాల బాధ్యతలను చేపట్టిన జై శంకర్‌కు మళ్లీ అదే శాఖ బాధ్యతలను అప్పగించారు. ఆర్థిక శాఖ బాధ్యతలను మళ్లీ నిర్మలమ్మకే ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి రామ్మోహన్ నాయుడికి పౌరవిమానయాన బాధ్యతలు అప్పగించారు. ప్రధాని మోదీతో పాటు ఆదివారం 71 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా.. 36 మంది సహాయ మంత్రులుగా, ఐదుగురు స్వతంత్ర మంత్రులు ఉన్నారు. వీరికి తాజాగా కేటాయింపులు జరిపారు. తర మంత్రుల శాఖలు ఇలావున్నాయి. రాజ్‌నాథ్ సింగ్ (భాజపా) రక్షణ శాఖ, అమిత్ షా (భాజపా) హెూంమంత్రిత్వ శాఖ, నితిన్ గడ్కరీ (భాజపా) రోడ్లు, రహదారులు, జగత్ ప్రకాశ్ నడ్డా (భాజపా) ఆరోగ్యశాఖ, శివరాజ్ సింగ్ చౌహాన్ (భాజపా) వ్యవసాయం, రైతు సంక్షేమం, నిర్మలా సీతారామన్ (భాజపా) ఆర్థికశాఖ, సుబ్రహ్మణ్యం జైశంకర్ (భాజపా) విదేశీ వ్యవహారాలు, మనోహర్ లాల్ ఖట్టర్ (కొత్త) (భాజపా) విద్యుత్, గృహనిర్మాణశాఖ, హెచ్.డి. కుమారస్వామి (కొత్త) (జేడీఎస్) భారీ పరిశ్రమలు, ఉక్కు పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్ (భాజపా) కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, ధర్మేంద్ర ప్రధాన్ (భాజపా) విద్యాశాఖ, జీతన్ రామ్ మాంఝి (హెచ్ఏఎం) వంటి శాఖలను కేటాయించారు. కిషన్ రెడ్డికి బొగ్గుగనుల శఖను కేటాయించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,గనుల శాఖ కిషన్ రెడ్డి రోడ్డు రవాణా శాఖ సహాయమంత్రులు అజయ్ టమ్టా, హర్ష్ మల్హోత్రా, గృహ నిర్మాణ శాఖ, పట్టణాభివృద్ధి నమోహర్ లాల్ ఖట్టర్, పెట్రోలియం శాఖ హర్దీప్ సింగ్ పూరి, రైల్వే, సమాచార, ప్రసార శాఖ అశ్వినీ వైష్ణవ్, వాణిజ్యం పీయూష్ గోయల్,పౌర విమానాయన శాఖ రామ్మోహన్ నాయుడు, గజేంద్ర షెకావత్‌సాంస్కృతిక పర్యాటక శాఖ, భూపేంద్ర యాదవ్ పర్యావరణ శాఖ,క్రీడలు చిరాగ్ పాశ్వాన్ కిరణ్ రిజుజు పార్లమెంటరీ వ్యవహరాలు, మన్‌సుఖ్ మాండవీయా కార్మిక శాఖ, క్రీడలు భూపేందర్ యాదవ్ పర్యావరణ శాఖ,సీఆర్ పాటిల్ జల్ శక్తి శాఖ లను కేటాయించారు.



## అనర్హులకు పెన్షన్ల తొలగింపు

మొదటి పేజీ తరువాయి...

వైరల్ అవుతున్నాయి. ర్హులైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని, ఇప్పటివరకూ కొనసాగుతున్న ఆసరా పెన్షన్లపై పరిశీలన చేస్తామన్నారు పొంగులేటి. ఎవరైనా పైరవీ చేసి ఆసరా పింఛన్ పొందుతున్నట్లు గుర్తిస్తే వారి పెన్షన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొందరు పైరవీ చేసి పెన్షన్లు తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాంటి వారి పెన్షన్ల తొలగింపు కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని మంత్రి చెప్పారు. పెన్షన్ల జారీలో పైరవీలు ఎలా సాధ్యం అవుతుంది, అనర్హులకు ఆసరా పింఛన్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి ఆసరా పెన్షన్లపై చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. పెన్షన్లలో కోతలు తప్పవు అని పొంగులేటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మరోవైపు తమ పెన్షన్లు ఎక్కడ తొలగిస్తారేమోనని అవ్వా తాతల్లో ఆందోళన మొదలైంది. అయితే అనర్హుల పింఛన్లు మాత్రమే రద్దు అవుతాయని, వారికి సంక్షేమ పథకాలు సైతం నిలిచిపోతాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యల్ని బట్టి అర్థమవుతోంది. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇళ్ల నిర్మాణం మొదలవుతుందని శుభవార్త చెప్పారు. రెండో విడతలో ఇళ్ల పట్టాలతో కూడిన నిర్మాణం పూర్తిచేసి అందిస్తామని పొంగులేటి తెలిపారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.



## కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి...

ఆదివారం సాయంత్రం ప్రమాణం చేశారు. ప్రధాని తర్వాత ప్రమాణం పూర్తిచేసిన 71 మంది కేంద్రమంత్రుల్లో 30 మందికి క్యాబినెట్ హెూదా దక్కింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కేబినెట్ బెర్త్ దక్కించుకున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు భూపతిరాజు శ్రీనివాసవర్మకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, రావాల్సిన నిధులపై శక్తివంచన లేకుండా కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరారు. మోదీ 3.0 క్యాబినెట్ లో తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలు.. ఏపీ నుంచి ఒక బీజేపీ ఎంపీ, పొత్తులో భాగంగా ఇద్దరు టీడీపీ ఎంపీలకు అవకాశం లభించింది. దీంతో కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్ నాయుడు కు కేబినెట్ హెూదా దక్కగా.. బండి సంజయ్ కుమర్ కు స్వతంత్ర హెూదా, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మకు సహాయక మంత్రులుగా అవకాశం లభించింది. కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# వ్యవసాయ రంగం కీలకం: గవర్నర్ సీపీ రాధాకృష్ణన్


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న గవర్నర్ సి పి రాధాకృష్ణన్


మాట్లాడుతున్న చల్ల శ్రీనివాసులు శెట్టి


కుటుంబ సభ్యులతో ఆరు బంగారు పథకాలు పొందిన వెలిచాల సాయి ప్రత్యూష

రాజేంద్రనగర్, జూన్10(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరవ స్నాతకోత్సవం సోమవారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. తెలంగాణ, ఝూరండ్ రాష్ట్రాల గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం కులపతి అయిన సీ పీ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరిగింది. దేశానికి వ్యవసాయ రంగం కీలకమని, మానవ సమాజం మనుగడకి వ్యవసాయమే ప్రధాన ఆధారం అని ఆయన వర్ణించారు. అత్యధిక జనాభా కలిగిన భారతదేశం తన అవసరాల కోసం వ్యవసాయ దిగుమతులపై ఆధారపడే స్థితిలో లేదని వివరించారు. రైతులు పరిశోధన, ప్రయోగ ఫలితాలని ప్రత్యక్షంగా చూస్తేనే వాటిని స్వీకరిస్తారని.. శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. నీటి సమర్థ యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని గవర్నర్ సూచించారు. వ్యవసాయానికి కీలకం విత్తనం అనీ.. వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన వంగడాల్ని రైతాంగానికి అందిస్తుండడం హర్షదాయకమని అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగ దశలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలని.. జీవితంలో ఒడిదుడుకులు సహజమని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అన్ని విషయాల్లోనూ పాశ్చాత ధోరణుల్నిగుడ్డిగా అనుసరించొద్దని హితవు పలికారు. నరేంద్ర మోది పాలనలో రైతాంగం ఆత్మహత్యలు తగ్గాయని గవర్నర్ , వర్సిటీ కులపతి రాధాకృష్ణన్ వివరించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివాసులు శెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన తాను ఈ వ్యవసాయ కళాశాలలోనే చదివానని.. తానీ నాడు ఈ స్థానంలో ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని త్వరలోనే ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నదని అనేక ప్రపంచ సంస్థలు అంచనా వేస్తున్నాయన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' గా పరిణమించనున్నామని శ్రీనివాసులు శెట్టి వివరించారు. వాతావరణ మార్పులకి అనుగుణంగా వ్యవసాయరంగ అభివృద్ధికి అధునాతన టెక్నాలజీలు దోహదం చేయాలన్నారు. వ్యవసాయంతో పాటు చేపలు పెంపకం, నూనె గింజల ఉత్పత్తి, ఉత్పాదకతల పెరగడం, పౌల్ట్రీ రంగ అభివృద్ధితో దేశంలో ఇంద్రధనస్సు విప్లవం సాగుతుందన్నారు. రుతుపవనాల సరళిలో మార్పులు, నీటి వనరుల తరుగుదల, మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న టెక్నాలజీలు వ్యవసాయానికి కొత్త సవాళ్లు తీసుకొస్తున్నాయన్నారు. 82 శాతం సన్న, చిన్నకారు రైతులేనన్నది గుర్తుంచుకోవాలన్నారు. దేశ జనాభాలో 45-46 శాతం వ్యవసాయరంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడినా దేశ జీడీపీ లో వ్యవసాయ రంగం వాటా 17-18 శాతమేనని ఆయన వివరించారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకి కేటాయింపులు పెరగాలని, గిడ్డంగుల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్ లకి ప్రాధాన్య ఇవ్వాలని ఆయన సూచించారు. దేశంలో వ్యవసాయ స్టార్టప్ ల ప్రాధాన్యం పెరిగిందని యువత ఈ అవకాశాల్ని అందిపుచ్చుకొని అగ్రిప్రెన్యూర్స్ గా మారాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఐ సీ టీ , బ్లాక్ చైన్ టెక్నాలజీ, డ్రోన్ల వంటి అధునాతన టెక్నాలజీల వినియోగం పెరగాలని ఆయనన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు వంటి సవాళ్ళని ఎదుర్కోవడానికి రైతాంగాన్ని సమాయత్తం చేయాలని శ్రీనివాసులు శెట్టి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి, వర్సిటీ ఇన్చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్ రావు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా 587 మందికి అండర్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని, 165 మందికి పీహెచ్ డీ పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని అందించారు. 11 మంది పీజీ విద్యార్థులు, 12 బంగారు పతకాల్ని, 8 మంది యు జి విద్యార్థులు 19 బంగారు పతకాలని సాధించారు. వీరిని గవర్నర్, శ్రీనివాసులు శెట్టి, ఉపకులపతి తదితరులు అభినందించారు. బజ్జూరి దివ్య, వెలిచాల సాయి ప్రత్యూష లు చెరొక ఆరు బంగారు పతకాల్ని సాధించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామి రెడ్డి, వర్సిటీ అధికారులు, బోర్డు సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, విశ్వవిద్యాలయ పూర్వ ఉప కులపతులు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆరు బంగారు పథకాలు సాధించిన బి. దివ్య

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కన్నుల పండువగ స్నాతకోత్సవం

## డిగ్రీలు అందుకున్న 517 మంది విద్యార్థులు.. ఆరేసీ బంగారు పథకాలు అందుకున్న ఇద్దరు విద్యార్థినీలు



ఎమ్మెస్సీ డిగ్రీ పట్టా అందుకున్న సంతోషంలో తల్లి తండ్రులతో గుండాల ప్రణయ్


వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులందరిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గోల్డ్ మెడల్ సాధించిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినీ గోల్కొండ మహేశ్వరి


అగ్రికల్చర్ బయో సైన్సెస్ లో దాక్టోరల్ తీసిస్ రీసెర్చ్ లో అవుట్ స్టాండింగ్ ప్రతిభ కనబరిచి ప్రొఫెసర్ ఈ ఏ సిద్ధికి ఎండోమెంట్ అవార్డు కింద రూ. 25 వేల నగదు , సర్టిఫికెట్ అండ్ సైటేషన్ పొందిన దివ్య మిశ్రా



డిగ్రీ పట్టాలు పొందిన సంతోషంలో వ్యవసాయ పట్టభద్రులు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి ఏం రఘునందన్ రావు


స్నాతకోత్సవంలో అతిథులు, వర్సిటీ ఉన్నతాధికారులు,

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరవ స్నాత కోత్సవం సోమవారం వర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది . ఈ స్నాతకోత్సవం లో యూజీ, పీజీ, పీహెచ్ డీలు పూర్తి చేసిన 752 మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుకోవడానికి అర్హత సాధించగా, వారిలో సోమవారం 517 మంది విద్యార్థులు నేరుగా డిగ్రీలు అందుకున్నారు . 235 మంది విద్యార్థులు తర్వాత డిగ్రీలు తీసుకుంటామని తెలిపినట్లు వర్సిటీ అధికారులు వెల్లడించారు

**ఆరేసి గోల్డ్ మెడల్స్ అందుకున్న ఇద్దరు విద్యార్థినీలు :**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ, ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన సూర్యాపేట తిరుమలగిరి చెందిన బి దివ్య అత్యున్నతమైన ప్రతిభ కనబరిచి ఆరు గోల్డ్ మెడల్స్ సాధించారు . ప్రస్తుతం ఆమె ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ చదువుతున్నారు. భవిష్యత్ లో గొప్ప శాస్త్రవేత్త కావాలన్నదే తన జీవిత ధ్యేయమని దివ్య వివరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వెలిచాల సాయి ప్రత్యూష అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆరు గోల్డ్ మెడల్స్ ను సాధించారు . భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం చేయాలన్నదే తన ఆకాంక్ష అని సాయి ప్రత్యూష వెల్లడించారు.

# అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం): అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాలలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. మృతి చెందిన వారిలో ఓ విద్యార్థినీ ఉండగా, మరొక వ్యక్తి ఉన్నారు. ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి .....చాంద్రాయణగుట్ట ఆశమాబాద్ ప్రాంతానికి చెందిన వార్ద బారాముద్ ( 17) పీడీపీ చౌరస్తా నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తుండగా, ఆరాంఘర్ వద్ద ప్రైవేట్ బస్సు ఆ బాలికపై నుంచి దూసుకెళ్లింది . దీంతో వార్ద బారామూద్ అక్కడికక్కడే మరణించింది . సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. వార్దా బారా మూద్ బాబాయ్ సయ్యద్ యాయా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


చింతల్ మెట్ లో బస్సు క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందిన పాండు

**చింతల్ మెట్ వద్ద :**

చింతల్ మెట్ ప్రాంతానికి చెందిన పాండు (55) అనే వ్యక్తి సోమవారం సాయంత్రం చింతల్ మెట్ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా, కోఠి నుంచి రాజేంద్రనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఏపీ 29 జెడ్ 0232 ఢీకొంది . ఈ ప్రమాదంలో పాండు అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు . కేసు దర్యాప్తు చేస్తున్నారు

# కాశీ విశ్వేశ్వరుడి సన్నిధిలో మొక్కు తీర్చుకున్న షాబాద్ విజయ్ కుమార్

రాజేంద్రనగర్, జూన్(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా చేవెళ్ల పార్లమెంట్ లో ఎగురవేయాలని, బీ. జే. పి. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన వెంటనే కాశీలో తలనీలాలు ఇస్తానని మొక్కిన అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాద విజయకుమార్ సోమవారం కాశీలో మొక్కులు తీర్చు కొన్నారు. జ్యోతిర్లింగ శ్రీ కాశీ విశ్వనాథుని దర్శించికొని సర్వేజనా సుఖినోభవంతు అని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వం లో భారత దేశం మరింత అభివృద్ధి చెందాలని, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని నా దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.


కాశీలో మొక్కు తీర్చుకున్న బిజెపి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు శాబాద విజయకుమార్



# దరఖాస్తులను స్వీకరించిన రంగారెడ్డి కలెక్టర్

రంగారెడ్డి,జూన్ 10(ప్రభాత ఉదయం):రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.




# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బాలకృష్ణ ఫ్యాన్స్

కూకట్పల్లి, జూన్ 10 (ప్రభాత ఉదయం) బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి బాలయ్య ఫ్యాన్స్ అట్లూరి దీపక్ చౌదరి ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలని ఫేజ్-1 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని హేమంత్, గోపికృష్ణ గూడూరి, గోగినేని గోపినాథ్, తుమ్మల మహేష్, సాయి కిరణ్ నెక్కంటి, ఆచంట రామారావు, మేడసాని చరణ్ కౌషిక్, యడ్లపల్లి సుమన్, వజ్జా భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, చైతన్య వల్లేటి, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి కోడే(సిన్నా), మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

రాజేంద్రనగర్, జూన్ 10(ప్రభాత ఉదయం) మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో రోడ్డుపై డ్రైనేజీ పొంగి ప్రజలు నరకయాత్ర పడుతున్నారు.గత వారం రోజులుగా పరిస్థితి ఇలాగే ఉంది.దీంతో అటువైపు వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మ్యాన్హోల్ నుంచి మురుగు పొంగిపొర్లుతూ ఇళ్లచుట్టూ చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.రాత్రి పగలు కంపులో ఉండలేక పోతున్నారు.మురుగు మీరు రోడ్డుపై ప్రవేశించడంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది.మురుగు నీరు రోడ్లపై వర్షలు నీరులా ప్రవహిస్తోంది.దీంతో గగన్ పహాడ్ బస్తీలోకి వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించాలంటే స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదని బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించమని చుట్టుపక్కల ఇండ్లవారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన చలనం లేదంటూ ఆవేదన వ్యక్తపరిచారు.ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలంటూ ప్రజలు కోరుతున్నారు.


గగన్ పహాడ్ బస్తీలో రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ..పట్టించుకోని అధికారులు



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్పల్లి, జూన్ 10 (ప్రభాత ఉదయం) నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిబండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లోని రైల్వే ట్రాక్ వద్దగల గుడిసెలలో నివసిస్తున్న సంగేపులా బక్కయ్య అనారోగ్యంతో(లంగ్స్ ఇన్ఫెక్షన్) బాధపడుతుండగా అతని కుమారుడు శ్రీకాంత్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుని సంప్రదించగ, బండి రమేష్ ద్వారా వారిని నిమ్స్ హాస్పిటల్ కు పంపించి ఎస్టిమేషన్ లెటర్ తెప్పించి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగ ముఖ్యమంత్రి సహాయనిధి ( ఎల్ ఓ సి) ద్వారా వారికీ ఒకలక్ష డెబ్భై అయిదు వేయిలు 1,75,000/- మంజూరు అయినవి అట్టి చెక్కును సోమవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్, లలితా పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# వర్షాకాల ప్రణాళికపై ఎండీ సమీక్ష




సమీక్ష సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న ఎండి సుదర్శన్ రెడ్డి




సమీక్ష సమావేశంలో పాల్గొన్న జలమండలి సిజిఎం, జిఎంలు

హైదరాబాద్, జూన్10(ప్రభాత ఉదయం) వర్షాకాల ప్రణాళికపై ఎండీ సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ సమావేశానికి జలమండలి ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ల వారీగా వాటర్ లాగింగ్, స్టాగ్నింగ్ పాయింట్లను గుర్తించి.. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్ హోల్స్ కు గ్రిల్స్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంకా ఏవైనా గ్రిల్స్ బిగింపు పనులు పెండింగ్ లో ఉంటే.. వాటిని వెంటనే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యమిస్తూ.. మిగిలిన వాటిని కూడా సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి, సోషల్ మీడియాల్లో వచ్చే ఫిర్యాదులపైనా దృష్టి సారించాలని వివరించారు. ఈఆర్టీ టీమ్స్ బృందాలపై ఆరా తీశారు.

### శాంపిల్ కలెక్షన్..టెస్టింగ్

వర్షాకాలంలో కలుషిత నీటి సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున.. అధికారులు తగు మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. శాంపిల్ కలెక్షన్, పరీక్షల్లోనూ జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

### చలివేంద్రాల కొనసాగింపు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాల్ని కొనసాగించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. జన సంచారం ఎక్కువగా ఉండే ఆసుత్రులు, బస్టాండ్లు లాంటి ప్రాంతాల్లో చలివేంద్రాల కొనసాగింపునకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. నిత్యం జనసంచారం అధికందగా ఉండే ప్రాంతాల్లో తాగునీరు అందించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు తాగునీరు సరఫరా చేస్తూ.. ప్రజలకు సేవలందించాలని చెప్పారు.

### రెవెన్యూపై ఆరా...

బోర్డు రెవెన్యూ కలెక్షన్ పై డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్ ను ఎండీ వివరాలు అడిగితెలుసుకున్నారు. డివిజన్ల వారీగా పెండింగ్ లో ఉన్న బిల్లులు పరిశీలించారు. ఎప్పటికప్పుడు బిల్లులు వసూలు చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గృహ వినియోగదారుఏలతో పాటు.. వాణిజ్య కనెక్షన్లపై ఫోకస్ చేయాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టి వసూలే చేయాలని పేర్కొన్నారు. ఎంతో కాలంగా బిల్లులు చెల్లించని వినియోగదారులతో ఫోన్ చేసి మాట్లాడాలని సూచించారు. పెండింగ్ బిల్లులున్న ప్రభుత్వ కార్యాలయాల అధిపతుల్ని కలిసి.. వసూలు చేసుకోవాలని వివరించారు.

ఈ సమీక్షలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డి చేత కేక్ కట్ చేయిస్తున్న బుద్వేల్ నాయకులు

# ఘనంగా బిఆర్ఎస్ అధ్యక్షులు ధర్మారెడ్డి, రవి కిరణ్ గౌడ్‌ల జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, జూన్ 10(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ డివిజన్ భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, బుద్వేల్ కు చెందిన జి రవి కిరణ్ గౌడ్ ల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం బుద్వేల్ కు చెందిన రవికిరణ్ గౌడ్ , ధర్మారెడ్డి ల జన్మదిన వేడుకలకు స్థానిక నాయకులు హాజరై వారి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పో రెడ్డి ధర్మారెడ్డి, జి రవి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకల్లో స్థానిక నాయకులు ఎస్కే నజీర్ కే శ్రీనివాస్ గౌడ్ మూల రమేష్ గౌడ్, జి హరికిషన్ గౌడ్ ,మూల నిరంజన్ గౌడ్, బి శంకర్ ,ఏ శివకుమార్ యాదవ్ ,ఎల్ నరేష్, గౌడ్ ,ఇబ్రహీంఖాన్, రత్నయ్య చారి, డి మల్లేష్ యాదవ్, ఎస్ హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రవి కిరణ్ గౌడ్ చేత కేక్ కట్ చేపిస్తున్న బుద్వేల్ నాయకులు, స్నేహితులు



# కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)తెలంగాణ పౌరసరఫరాల సంస్థ, జిసిసి హమాలీ ఎగుమతి, దిగుమతి నూతన రేట్ల ఒప్పందానికై కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వివి నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ సివిల్ సప్లై, జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ (%జ×ుఖ% అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సివిల్ సప్లై డిఎంకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలందరికీ మరియు హాస్టళ్లకు అంగన్వాడి కేంద్రాలకు మధ్యాహ్న భోజన నిర్వహించే పాఠశాలలకు నిత్యవసర సరుకులను చేరవేయడంలో సివిల్ సప్లై హమాలీలు కీలకపాత్ర పోషిస్తున్నారని కానీ వారి కష్టాలకి తగిన ప్రతిఫలం దక్కడం లేదని అన్నారు. గతంలో జీవో నెంబర్ 27 ప్రకారము తెలంగాణ రాష్ట్రంలోని పౌరసరఫరాల శాఖ , జిసిసి హమాలి కార్మికులకు 2002-23 సంవత్సరాల్లో జరిగిన రేట్ల ఒప్పందము 2023 డిసెంబర్ తో ముగిసిందనీ ,గత నాలుగు ఒప్పందాలలో ప్రభుత్వ అధికారులు అంగీకరించిన ఈఎస్ఐ సౌకర్యం, జీసీసీ హమాలీ లకు పిఎఫ్ సౌకర్యం మహిళా స్వీపర్లకు కనీస వేతనాలు నేటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2024-25 సంవత్సరాల ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26 రూపాయల నుండి 35 రూపాయలకు పెంచి వెంటనే ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై మరియు జిసిసి హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని, ప్రమాదాలు జరిగి మరణిస్తే ఎక్స్గ్రేషియాను 10 లక్షలు చెల్లించాలని, హమాలీ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని, కార్మికులందరికీ రెండు జతల యూనిఫాం కుట్టు కూలీ రూ.1,300 నుండి రూ.2,000 రూపాయలకు పెంచాలని దహన సంస్కారాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.20 వేల నుండి రూ. 30 వేలకు పెంచాలని, 60 సంవత్సరాలకు పైబడిన హమాలీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలని పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గద్వాల జిల్లాలో దిగిపోయిన కార్మికులకు పిఎఫ్ చెల్లించాలని, చనిపోయిన వారికి పెండింగ్లో ఉన్న డెత్ క్లెయిమ్స్ చేయాలని గత మూడు సంవత్సరాలగా పెండింగ్లో ఉన్న కుట్టుకూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలీ గుర్తింపు కార్డులు ఉమ్మడి రాష్ట్రంతో పేరుతో ఉన్నాయని వాటిని తెలంగాణ రాష్ట్రం పేరుతో హమాలీలందరికీ కొత్త కార్డులు ఇవ్వాలని,గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్ష పోకడలతో ముందుకు వెళ్ళవద్దని కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి నూతన రేట్ల ఒప్పందానికి చర్చలు జరిపి గత ఒప్పందాలలో అంగీకరించిన ఇతర సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవపాడు, ఐజ, అల్లంపూర్ గద్వాల స్టాక్ పాయింట్ల నుండి సివిల్ సప్లై యూనియన్ జిల్లా కోశాధికారి కే భీమన్న జిల్లా సహాయ కార్యదర్శి బి.శివకృష్ణ నాయకులు రఫీ, వీరేష్, టి. నరేష్ అలిపిర శివ, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ బి ఎస్ సంతోష్ కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

# ప్రజావాణికి 56 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పెన్షన్ల కోసం 23, ధరణి సమస్యల పరిష్కారం కొసం 10 దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ బి ఎస్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కుమారి యన్. అక్షయ నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నీట్ ర్యాంకర్ కు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అభినందనలు తెలియజేశారు. మునుముందు బాగా చదివి విజయాలను సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజాపూర్ బ్యారేజికి పోటేత్తిన వరద

### మొరాయిస్తున్న గేట్లు



మక్తల్,జూన్10(ప్రభాత ఉదయం) కృష్ణా నదిపై రోడ్డు కం బ్యారేజ్ గా ఉన్న గిరిజాపూరు బ్యారేజికి వరద పోటేత్తింది. ఎగువ నుండి వచ్చే వరద నీటిని కిందికి వదిలేందుకు అధికారులను సోమవారం షట్టర్ల పైకేత్తడానికి ప్రయత్నించగా షటర్లు మొరాయించడంతో వరద నీరు షట్టర్ల పై నుండి ఫిల్ వేపై పడడంతోడంతో ఆ ప్రాంత ప్రజలు భయపడు తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో గిరిజాపూర్ గ్రామం వద్ద రోడ్డు కం బ్యారేజ్ 23 షటర్లతో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచేలా నిర్మించారు, తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో ఉన్న మక్తల్ నియోజకవర్గం సరిహద్దుకు నాలుగు కిలోమీటర్ల దూరంలో క్రిష్ణా నది పై గిర్జాపూర్ రోడ్డు కం బ్యారేజు తో నిర్మాణం జరిగింది. అక్కడ వరద నీరు మక్తల్ సరిహద్దులోకి రావడానికి దాదాపు రెండు మూడు గంటల కన్నా ఎక్కువ సమయం పట్టదని అదికారులు అంటున్నారు



# పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కేటిదొడ్డి ,జూన్10(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాలను సోమవారం ఎంఈఓ సురేష్ పంపిణీ చేశారు. బడులు తెరిచే నాటికి విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పుస్తకాలను ముందస్తుగా పాఠశాలలకు అందజేసినట్లు ఎంఈఓ తెలిపారు. జూన్ -12వ తేదిన ప్రతి విద్యార్థి కి బుక్స్, యూనిఫాం అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త హాంపయ్య, ప్రధానోపాధ్యాయులు స్వాతి, గీతాంజలి, జయశ్రీ, శ్రీ లక్ష్మి, సీ ఆర్ పి యుగంధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాగునీటి అవసరాలకై జూరాల డ్యాం నుంచి నీళ్లు విడుదల చేయాలి

### ఈఎంసి అధికారులతో చరవాణిలో మాట్లాడిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)గత కొన్ని రోజులుగా కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో కర్ణాటక లోని నారాయణపురం డ్యామ్ పూర్తిగా నిండిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక జలాశయాల మీద ఆదారపడిన జూరాల ప్రాజెక్టుకు వరద నీళ్లు వచ్చి చేరుతోంది. నెట్టెంపాడు ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన లిఫ్ట్ -1 ద్వారా నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఈఎంసి నీటిపారుదల అధికారితో చరవాణి ద్వారా విన్నపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులు తమ పొలాలో వరినాట్లు వేయడానికి సన్నధమవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని చెరువులు, కాలువలకు నీళ్లు నింపే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు.



# ఘనంగా గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

శంషాబాద్. జూన్ 10. (ప్రభాత ఉదయం.) కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మున్సిపల్ పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవ్వగూడ గ్రామంలోని చైతన్య మహిళా మండలి లో విద్యార్థి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లో, పండ్లు, పంపిణీ చేశారు. తన కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులు జిల్లా నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జన్మదినాన్ని కవ్వగూడ గ్రామంలో చైతన్య మహిళా మండలి లో ఉన్న చిన్నారులతో విద్యార్థులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చిన్నారులు చూపించిన ప్రేమ ఆప్యాయతులను మర్చిపోలేనని వారు ఆప్యాయంగా పలకరిస్తూ నాకు అన్నయ్య జన్మదిన శుభాకాంక్షలు అని శుభాకాంక్షలు తెలిపారు. వారితో గడిపిన క్షణాలు చాలా మధురనుభూతులను ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీరుద్దీన్ ,మధుపాల్, జి పి పాల్సన్, తూర్పు సంజీవరెడ్డి, జి పవిత్ర సాగర్, జిజే సుబోత్ స్వరాజ్,జే ప్రకాష్, నేదునూరి చిరంజీవి గౌడ్, ఏర్పుల ప్రభాకర్, కాజా పాషా, నజీముద్దీన్, శ్రీనివాస్ యాదవ్, సురేష్ ముదిరాజ్, సంతోష్ కుమార్, నరసింహ, తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం



కూకట్‌పల్లి, జూన్ 10 (ప్రభాత ఉదయం): భువనగిరి యాదాద్రి జిల్లా పిల్లాయపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కుతాడి రాములకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి సీనియర్ నాయకులు కన్నయ్య రాజకుమార్ మహేందర్ సతీష్ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.